# స్వాక్షరి

**"తల నొప్పి మాత్ర ఒకటిస్తారా ?"**

**షాపతను యువకుడు. వార పత్రికలో సీరియల్ చదువుతున్నాడు. తను చదువుతున్న సీరియల్‌ను డిస్టర్బ్ చేసినందుకు కాబోలు —పత్రికలోంచి ఒకసారి తల బయటకు పెట్టి చిరాకుగా చూసి — "సారీ" అనేశాడు. ఆ వచ్చినతనిచేతిలో వంద రూపాయలనోటుని చూస్తూనే....**



## జి.రంగబాబు

"ప్లీజ్... నేను హాస్పిటల్లో ఒక బంధువును కలుసుకోవాలి. నిజానికి హాస్పిటల్‌లోకి వెళ్ళాక రావలసిందీ తలనొప్పి. కానీ ఇప్పుడే వచ్చేసింది తొందరపడీ... తీవ్రంగానూ."

"చిల్లరలేదు..."

పత్రికలోంచి తల బయటపెట్టకుండానే అన్నాడు షాపతను.

ఆ కష్టమర్ సులభంగానే గ్రహించాడు తనకు షాపతను మాత్ర ఇవ్వకపోవడానికి కారణం అతడు చదువుతున్న సీరియల్ అని.

అతనికి నవ్వొచ్చింది. ఒక సీరియల్ తనకు అడ్డంపడుతోంది !

అదే క్షణంలో అతడి చురుకైన దృష్టి —సగం తెరిచి వున్న డ్రాయర్ మీదా దానిలోని నోటు మీదా పడింది....

"మీ దగ్గర యాభై నోటున్నట్టే ఉంది ?"

"ఉంది... కానీ దానినెట్టి పరిస్థితులలోనూ ఎవరికీ ఇచ్చేదిలేదు."

"ఎందుకని?"

అది చాలా విలువైంది. నా ప్రాణం. ... దాని మీద నా అభిమాన రచయిత... ప్రఖ్యాత రచయిత 'ప్రణవ్' గారి ఆటోగ్రాఫ్ ఉంది.

"ఓహో ! మీరిప్పుడు చదువుతున్న సీరియల్ కూడా ఆయనదే అనుకుంటాను" అంటూనే అతను జేబులోంచి పెన్ తీసి... వంద రూపాయల నోటు మీద ఏదో రాసి... "ఏభై నోటు మీది సంతకం కంటె వంద నోటు మీది సంతకం మరీ విలువైనదేమో ? పైగా లేటెస్టుది కూడా..." అంటూ నవ్వుతూ ఆ నోటందించాడు.

ఆ సంతకాన్ని చూస్తూనే ఆశ్చర్యపోయాడు షాపతను. ఒక్కసారి డ్రాయర్‌లోని ఏభై నోటు తీసి దాని మీది సంతకంతో ఈ వంద నోటు మీది సంతకం సరిపోల్చి చూసుకుని....

"మీరు... మీరు... !" అంటూ కంగారు పడిపోయాడు.

అతను నవ్వుతూ చూడసాగాడు... "నేను నేనే..."

"మీరు... ప్రఖ్యాత రచయిత... ప్రణవ్ ! ... సారీ అండీ... మీకే మందులివ్వనన్నాను. క్షమించండి... లోపలికి రండి... కూర్చోండి... కాఫీ తీసుకుంటారా ? మరేమైనా ?"

"టాబ్లెట్ వేసుకునేందుకు మంచి నీళ్ళు చాలు. కాని... మీ కభ్యంతరం లేకపోతే... మీ దగ్గర నా ఆటోగ్రాఫ్ ఉన్న నోటు మీకెప్పుడు ఎక్కడ ఎలా వచ్చిందీ చెప్పగలిగితే చాలా సంతోషిస్తాను.

చాలా సంతోషిస్తాను. కుతూహలం... అంతే..." అంటూ షాపతను చూపించిన కుర్చీలో కూర్చున్నాడు ప్రణవ్.

షాపతను వెంటనే ఫ్రిజ్‌లో నుంచి వాటర్ బాటిల్ తీసి గ్లాసులో పోసి ప్రణవ్ కిచ్చాడు. ఆయన టాబ్లెట్ వేసుకుని గ్లాసక్కడ పెట్టేసి షాపతని వేపు చూశాడు చెప్పమన్నట్లుగా.

"ఈ నోటు మీద మీ సంతకం ఉండడంతో నాకు బాగా గుర్తుంది. ఇదెవరిచ్చారో..." అని హాస్పిటల్ వైపు చూపిస్తూ...

"అదుగో... ఆ హాస్పిటల్‌లో పని చేసే బోయ్ రాము తీసుకొచ్చాడు.: ఇదిచ్చి టాబ్లెట్ తీసుకెళ్ళాడు. బహుశా పేషెంట్స్ ఎవరైనా అతనికిచ్చి టాబ్లెట్ తీసుకుని రమ్మనుంటారు సార్ !" వినయంగా చెప్పాడు షాపతను.

"అలాగా !" అంటూ తల పంకించి —

"రాముా... వార్డ్ బోయ్ అంటే తెలుస్తుందా ?"

"ఓ... అతనక్కడ చాలా కాలం నుంచీ ఉన్నాడు..."

"థాంక్స్ ! నే నొచ్చింది ఈ హాస్పిటల్‌కే. ఒక బంధువును కలుసుకోవడానికి. మీకు శ్రమ కలిగించినందుకు సారీ... ఉంటాను..."

"మీకు వీలయితే హాస్పిటల్ నుంచి తిరిగి వస్తున్నప్పుడు మా షాపును పావనం చేసి మా ఆతిథ్యం స్వీకరించి మమ్మల్ని ధన్యులను చేయండి సుప్రసిద్ధ రచయితగారూ !" అన్నాడు షాపతను.

నవ్వుకుంటూ కదిలాడు ప్రణవ్ !

★ ★ ★

"మీరా ... !"

ఆశ్చర్యపోయాడు మధు.

అంత నీరసంలోనూ అతడి ముఖంలో ఆనందం.

ఒక్కసారి అతడు లేవబోయాడు. కానీ చేతికి సెలైన్ గొట్టం తగిలించబడి ఉండడంతో —అది సాధ్యం కాలేదు.

"లేవకండి ! పడుకునే ఉండండి" మృదువుగా మందలించాడు ప్రణవ్.


"మీరు మాధవ్ కదూ ?" అడిగాడు ప్రణవ్ పేషెంట్ మధు పక్కనే ఉన్న స్టూల్‌పై కూర్చుంటూ.

"అవును... కానీ మీరు... ఇలా... నా దగ్గరికి రావడం..." అతని మాటలు తడబడుతున్నాయి.

జరుగుతున్నది కలో నిజమో అర్థం కావడం లేదు మాధవ్‌కి.

'తనకు తెలుసు. ఈయన ప్రఖ్యాత రచయిత ప్రణవ్. ఆంధ్రదేశంలో గొప్ప పేరున్నవారూ, తన అభిమాన రచయిత కూడాను.

అటువంటి సుప్రసిద్ధ రచయిత —నెంబర్



## పర్మిషన్

సార్! నాకో గంట పర్మిషన్ కావాలి. "మేనేజర్ గదిలోకి వస్తూనే అడిగాడు రేవంత్ దేనికీ?

'మరేం లేదు . . . . మా డాక్టర్ ఫోన్ చేసి నేను తండ్రిని కాబోతున్నానని చెప్పారు. ఈ విషయం ముందుగా మా ఆవిడకు చెప్పిన సర్‌ప్రైజ్ చేద్దామని నసిగాడతను.

— బి.చంద్రశేఖరయ్య (టీచర్)

వన్ రైటర్... తనలాంటి సామాన్యుణ్ణి, నిరుద్యోగినీ, పేదనీ వెతుక్కుంటూ రావడం...!

మధుకు నమ్మశక్యంగా లేదు.

"మీరు... నా అభిమాని... కదా !" చిరునవ్వుతో అడిగాడు ప్రణవ్. అంత నీరసంలోనూ మధు కళ్ళలో కాంతి ! ముఖంలో చిరువెలుగు !

"నిజమే ! నేను మీ అభిమానినే. చెప్పాలంటే వెర్రి అభిమానిని. మీ పుస్తకాలు నాకు అమృత భాండాలే. మీపుస్తకాలుంటే నేను తిండీ, నిద్రా కూడా మరిచిపోయేవాడిని. అమ్మా, నాన్నా ఇచ్చిన డబ్బులన్నీ మీ పుస్తకాలు అద్దెకు తెచ్చుకుని చదవుకోవడానికి సరిపోయేవి. కొన్ని పుస్తకాలైతే మళ్ళీ ... మళ్ళీ... ఎన్నోసార్లు చదివేవాడిని. మీ మీటింగ్ ఎక్కడైనా జరుగుతుందని తెలిస్తే గంట ముందే అక్కడికి చేరుకుని మీ కోసం ఎదురుచూసేవాడిని.

మీ ప్రసంగాన్ని ఒళ్ళంతా చెవులు చేసుకుని విని పరవశం చెందేవాడిని. మీరు నా అభిమాన ఆరాధ్య రచయిత... ఈ రోజు నా కళ్ళెదుటే ప్రత్యక్షమై పక్కనే కూర్చుని ఆత్మీయుడిలా పలకరిస్తుంటే ... ఎంతో ఆనందంగా ... ఉక్కిరిబిక్కిరిగా ఉంది..."

ప్రణవ్ చిరునవ్వు నవ్వాడు.

"మీ కెలా తెలుసు... నేను మీ అభిమానినని ? అహ... ఎన్నడూ మీరు నన్ను చూడలేదు కదా... కనీసం ఉత్తరమైనానేను మీకు ఎప్పుడూ రాయలేదు..." మొహమాటంగా అన్నాడు మధు.

ప్రణవ్ తన పర్సులో నుంచి ఒక ఏభై రూపాయల నోటు తీసి అతడికి చూపిస్తూ — "ఇదిగో ఈ నోట్ నేను మీ అభిమాన రచయిత నన్న విషయం తెలియజేసింది. ఈ నోటు మీదున్న నా సంతకమే నన్నీరోజు మీ వద్దకు లాక్కుని వచ్చింది."

మధు నమ్మలేనట్లు చూశాడు.

"ఈ నోటు... ఇది.... మీకెలా వచ్చింది?" అతడి ముఖం ఒక్కసారి వాడిపోయింది. మధు సిగ్గుతో తల వంచుకున్నాడు. అతడి ముఖంలో ఏదో బాధ కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది.

"ఇందాకా మెడికల్ షాపులో మందులు కొని వందరూపాయల నోటిస్తే నాకొచ్చిన చిల్లరలో ఈ నోటుంది. ఆశ్చర్యపోయాను. వివరాలు కనుక్కున్నాను. మీరెటువంటి పరిస్థితుల్లో ఈ నోటును మార్చి ఉంటారో ఊహిస్తూ మీ వద్దకు చేరుకున్నాను. మీరీ పరిస్థితిలో ఉన్నారు" బాధపడుతున్నట్లే అన్నాడు ప్రణవ్ అతడి చేతిలో ఆ నోటు అలాగే ఉంది.

ఎంత పొరపాటు పని చేశాను బాధతో మూలిగింది మధు మనసు.

తను చేసిన ఆతప్పు పనికి నిదర్శనంగా ఆ నోటు!

మధు సంజాయిషీ ఇస్తున్నట్లుగా

"ఈ నోటు నాదే. నాలుగేళ్ళనుంచి నా దగ్గరే ఉంది. దీన్ని ఇన్నాళ్ళూ భద్రంగా నా ప్రాణం కన్న మిన్నగా చూసుకున్నాను. కాపాడుకోగలిగాను.

నాలుగేళ్ళక్రిందట ఆ రోజు మీరు ఉపన్యాసాన్ని ముగించుకుని స్టేజీ దిగుతుంటే మిమ్మల్ని చుట్టుముట్టిన వందలాది అభిమానుల్లో నేనూ ఒకడిని. మిమ్మల్ని అందరూ ఆటోగ్రాఫ్ అడుగుతున్నారు. కొందరు ఆటోగ్రాఫ్ పుస్తకాలపైన కొందరు నోట్‌బుక్‌లపై... ఇలా ఎన్నో రకాలుగా మీ సంతకాలు సేకరించుకుంటున్నారు. సమయానికి ఏ పుస్తకమూ నా దగ్గర లేకపోవడం వలన నా దగ్గరున్న యాభై రూపాయల నోటుపై మీ ఆటోగ్రాఫ్ అడిగాను. మీరొక్షణం నన్ను పరిశీలనగా చూశారు. మీకుగుర్తుందో లేదో గానీ నాకుబాగా జ్ఞాపకం. ఆచూపును ఇప్పటికీ నేనుమరిచిపోలేను.

**టీచర్ : ఒరేయ్ రాముా ఏదో ఎక్కం చెప్పరా!**

**రాము : ఉండండి టీచర్ నా దగ్గర 'కాలిక్యులేటర్' ఉంది. చూసి రెండు నిముషాల్లో చెప్తా.**




భార్య : హాస్యం అన్న పదానికి నానార్థాలు చెప్పండి ... కథ రాయాలి గోముగా అడిగింది భర్తని.
భర్త : ఆ పదాన్ని మర్చిపోయి పదేళ్ళయ్యిందిగదే నేనూ... దీర్ఘం తీశాడా భర్త.

బజార్లో వస్తువులు కొనుక్కురమ్మని నాకు మా నాన్నగారు యాభైరూపాయల నోటిస్తే దానిపై మీఆటోగ్రాఫ్‌ను తీసుకున్నాను. మీ అమూల్యమైన సంతకం మీ అరుదైన జ్ఞాపకం నా దగ్గరుండిపోవాలన్న స్వార్థంతో నా నుంచి ఆ జ్ఞాపకాన్ని వేరుచేసుకోవడం , ఇష్టంలేక దాన్నినా వద్దనే ఉంచేసుకుని నోటు పోయిందని ఇంట్లో అబద్ధమాడాను మెట్టమొదటిసారిగా.

ఆ రోజు మా అమ్మా నాన్నలు ఎన్నోచీవాట్లు పెట్టారు. కొట్టినంత పనిచేశారు. కానీ నేను నోరు విప్పలేదు. నా కళ్లముందు మీఆటోగ్రాఫ్ కనబడుతుంటే అన్నీ ఆనందంగా భరించాను.

రెండురోజుల తర్వాత ఆ విషయం మర్చిపోయారు అమ్మా నాన్నలు. ఆ నోటు మీ తీపిగుర్తుగా నా వద్దనే ఉండిపోయింది.

నా కాలేజీజీవితం హాయిగానే గడిచిపోయింది. డిగ్రీ పూర్తవగానే మా ఇంటి పరిస్థితులు మారిపోయాయి. నేను నిరుద్యోగినయ్యాను.

చిరుద్యోగ మైనా దొరుకుతుందన్న ఆశతో చాలా ప్రయత్నించాను. నా ప్రయత్నాలేవీ ఫలించలేదు. ఇల్లు గడవటమే కష్టమయ్యేది. తల్లిదండ్రులకు భారంగా ఉండటం ఇష్టంలేక ఉద్యోగ ప్రయత్నంలో ఇల్లు వదలి బయలుదేరాను.

కుందేటి కొమ్మునైనా సాధించవచ్చునేనోగాని ఉద్యోగం సాధించడం అసాధ్యమని అనుభవం నేర్పింది.

చిన్న చిన్న పనులు చేసేవాడిని. కాని అవి ఎక్కువకాలం ఉండేవి కావు. కొత్తపనులు వెతుక్కున్నా కడుపు నిండేది కాదు. ఉద్యోగాల వేటలో అలా తిరుగుతుండగా ఒకచోట కళ్ళుతిరిగి పడిపోయాను. ఎవరో దయార్ద్రహృదయులు నన్నీ హాస్పిటల్‌లో చేర్చారు.

చాలా నీరసంగా ఉన్నాననీ సెలైన్ ఎక్కించాలనీ చెబుతూ నీ వద్ద డబ్బేమయినా ఉందా అని అడిగారు డాక్టరు.

సరిగ్గా అప్పుడు గుర్తుకొచ్చిందా నోటు. దాన్ని బయటకుతీసి ఖర్చు చేయడం నాకు సుతరామూ ఇష్టం లేదు . అదే చెప్పాను వారితో.

'డబ్బుకోసం చూసుకోకు ఎవరిప్రాణం వారికి డబ్బుకంటే విలువైంది. బతికుంటే మరలసంపాదించుకోవచ్చు డబ్బు. ముందునీ ప్రాణం నిలబెట్టుకో', అని వారు హితవు చెప్పారు.

తప్పనిసరై ఆ నోటును బయటకు తీసి వారి కందించాను.నా ప్రియాతిప్రియమైన నోటును వారికిచ్చేస్తూంటే నాకు చెప్పలేని బాధకలిగింది. నా మీద నాకే జాలివేసింది. నాకు అత్యంత ప్రియమైన వస్తువును నా నుంచి నేనే దూరంచేసుకుంటున్నానన్న భావం నన్ను బాధించింది. తర్వాత కూడా నేను బాధననుభవించాను.

అందుకే మీకు నా ముఖం చూపలేక తలదించుకున్నది. మీ విలువైన ఆటోగ్రాఫ్ ఉన్న ఆ నోటును విధిలేక మార్చుకోవలసి వచ్చిన నా పరిస్థితికి సిగ్గుపడుతున్నాను. నన్ను క్షమించండి" అన్నాడు మధు దుఃఖం నిండిన స్వరంతో.

ఎంతో బాధనూ, వ్యధనూ అనుభవిస్తున్నట్లు మధువిషాదవదనం ప్రణవ్‌ను చకితుడిని చేసింది.

"మధూ! అభిమానం అనేది ఎంత అద్భుతంగా ఉండగలదో మీలో చూస్తున్నాను.నిజానికి అభిమానులు నాకు తక్కువేమీ కాదు. కాని వారికి కావలసింది నాతో కలిసి ఫోటో తీయించుకోడమూ డిన్నర్ తీసుకోడమూ నేను వారిఫ్రెండ్‌నే అని గొప్పగాచెప్పుకోడమూ. కాని మీరు అలాటివేమీ ఆశించకుండా కేవలమూ నా సంతకం కోసం ఈ నోటు నింతకాలం దాచారంటే ప్రాణం మీదకు వచ్చినా ఖర్చుపెట్టడానికి వెనుకాడారంటే మధూ! యుఆర్ వెరీగ్రేట్! మీ అభిమానం చాలా గొప్పది. మీ అభిమానం పొందిన నేను చాలా అదృష్టవంతుడిని" అన్నాడు. మధు నమ్మలేనట్లు చూశాడు.

"మీరునిజంగానే అంటున్నారా అలా? మీ సంతకంతో ఉన్న నోటుని జీవితాంతమూ పదిలపరచుకోవలసిన నేను దానిని బజారుపాలు చేయడం మిమ్మల్ని బాధించడమే కదా! మిమ్మల్నీ మీ పేరుప్రఖ్యాతుల్నీ అవమానించడమేకదా! మీకు అపకారం చేసినట్లు కాదా?"

అతడిముఖంలో సిగ్గు... బాధ...

'ఎంతమాత్రమూ కాదు. నిజానికి మీ పరిస్థితుల్లో ఆ నోటు నిన్నాళ్ళు మీ వద్ద ఉంచుకోగలగడమే గొప్ప అభినందననాకు. నాపై ఎంతఅభిమానం ఉండిఉండకపోతే ఇన్నాళ్ళు ఇలాటి వ్యతిరేక పరిస్థితుల్లో కూడా ఖర్చు పెట్టకుండా ఉంచుతారు? చూడండి ఇంతకంటే నాకు వేరే అభినందనా లేదు గర్వకారణమూ లేదు. నిజానికి నేనే మీ పరిస్థితుల్లో ఉంటే ఇన్నాళ్ళు ఆ నోటు ఉంచగలిగే వాడినో లేదో అనుమానమే. మీరిప్పుడైనా ఈ నోటును బయటకు తియ్యడమే మంచిదైంది"

"ఆ!" ఆశ్చర్యంగా చూశాడు మధు.

"ఔను మీరిది ఖర్చుపెట్టడం వల్లనే కదా మనం కలుసుకోగలిగాం?"

"ఔననుకోండి. కాని చాలా విలువైన ఆ నోటుని..."

"జీవితం కంటే ఏదీ విలువైంది కాదు మధుగారూ! చివరికి అభిమానమైనా సరే చూడండి మనం మంచిస్నేహితులం అయిపోయామని నేనంటే మీరేమంటారు? కాదంటారా?"

"ఉహూ మీకు మిత్రుడిని కావడంకంటే నాకు ఆనందమూ గర్వమూ ఏముంటాయి? నేను చాలాఅదృష్టవంతుడిని అనుకుంటాను"

"అలా అయితే మీరు నా మాటకొంచెం వినాలి. ఎంతయినా నా కంటె చిన్నవారే కనుక"

"మీలాంటి పెద్దవారు చెబితే వినకపోవడమా? మీరు చెప్పడం కాదు ఆజ్ఞాపించాలి"

"అయితే ఆజ్ఞాపించాలి అన్నావుకాబట్టి ఆజ్ఞాపిస్తాను కాని కాదనకూడదు మరి"

"ఉహూ. మీ మాటకాదనడమా? నా తరం కాదు"

"అయితే ఇది మీఆరోగ్యం కోసం నేను చేసే తాత్కాలిక సహాయం"

అంటూ మధు చేతిలో కొంత డబ్బుంచబోయాడు ప్రణవ్.

"వద్దు. మీరు నాకు డబ్బివ్వడమేమిటి?" కంగారు పడ్డాడు మధు.

"ఎందుకివ్వకూడదు. ఆత్మీయుడు, స్నేహితుడు అయిన వ్యక్తికి సహాయం చెయ్యడం కన్న ఆనందమేముంటుంది.పైగా మీరుషాపులో ఇచ్చిన నోటు నేను ఆటోగ్రాఫ్ చేసిన నోటు నాకే మళ్ళీ రావడం మంచి కథకు తోడ్పడుతుంది. మీరు నాకు అపురూపమైన అభిమాని. మీలాటి అభిమాని కోసం ఈ మాత్రం చేయకపోతే ఎలా?

చూడండి. అభిమానికి కళాకారుడెంత ప్రాణమో, కళాకారుడికి అభిమానీ అంత ప్రాణమే. అంతవిలువైనవాడే.

మీ కథ చెప్పి నన్ను అభిమానమనే సాగరంలో ముంచివేశారు. ఇంకా ఏం చెప్పేది మీరర్థం చేసుకోవాలంతే.."

ఆటోగ్రాఫ్ ఉన్న నోటుతో పాటు అతడివ్వాలనుకున్న డబ్బు కూడా బలవంతంగా అతడిచేతిలో కుక్కి—

"మళ్ళీ కలుద్దాం తొందరలోనే..." అని వెళ్ళిపోయాడు రచయిత ప్రణవ్.

★